

తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తున్న మంత్రి పువ్వాడ



# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
బుధవారం | 07 | జూన్ | 2023 | పేజీలు : 10


# అభివృద్ధి పేరుతో...అధికార పార్టీలోకి




- వచ్చే ఎన్నికలలో ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందోనని ఎంఎల్ఏల్లో గుబులు
- ఎవరిని గెలిపించినా చివరికి అధికార పార్టీలోకే...
- ప్రజాస్వామ్య పద్ధతులకు గొడ్డలి పెట్టులా పోకడలు

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 6 (మనం ప్రతినిధి) :** ఎన్నికల బరిలో జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు తమ తమ అభ్యర్థులను బరిలో దింపుతాయి. వీరే కాక ఇండిపెండెంట్ అభ్యర్థులు ఎన్నికలలో పోటీ చేస్తుండడం మనం చూస్తున్నాం. ఎన్నికలలో పార్టీల తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు, తమ పార్టీ మేనిఫెస్టోను ప్రజల ముందు ఉంచడం, తాము ప్రజలకు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామో ఎన్నికల ప్రచారంలో చెప్పుతూ తమకు ఓటు వేయాలని అభ్యర్థిస్తుంటారు. ఇదే సమయంలో ప్రత్యర్థి పార్టీలను విమర్శలతో ముంచెత్తుతారు. ప్రత్యర్థి పార్టీల విధివిధానాలను ఎండ కడుతూ అవి ప్రజా సంక్షేమ పథకాలు కాదని కేవలం తమ పార్టీలు మేనిఫెస్టోలో పెట్టినవే సంక్షేమ పథకాలని ఊదరగొడుతూ ప్రత్యర్థి పార్టీలను అనేక రకాలుగా విమర్శిస్తుంటారు. ఎన్నికల ప్రచార క్రమంలో పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులు వారి మాటల తీవ్రత చూస్తే ఎదురుపడితే కొట్టుకుంటారేమో అన్నంత ఊపు కనిపిస్తుంది. కానీ అవి కేవలం మాటల వరకే పరిమితం అని తరువాత తరువాత ప్రజలకు అర్థమవుతుంది.

ఇక ఇండిపెండెంట్ ల విషయానికి వస్తే వారు దాదాపుగా ఏదో ఒక పార్టీలో టికెట్ను ఆశించి భంగపడ్డవారే అయ్యుంటారని నిస్సంకోచంగా చెప్పుకోవచ్చు. ఈ అభ్యర్థులు పోటీ చేసే నియోజకవర్గాలలో ప్రజలలో వీరికి గట్టిపట్టు ఉండడం, ప్రజాదరణ కలిగిన కిందిస్థాయి లీడర్ల నమ్మకాన్ని వీరు పొందడం వలన, రాజకీయంలో కాకలు తీరిన రాజకీయ పార్టీలను, కాదని తమకే ఓట్లు వేయాలని తాము గెలిస్తే నియోజకవర్గాన్ని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతామని ప్రజలకు హామీనిస్తారు. గత కాలంలోకి తొంగి చూస్తే, 'ఆరోగ్యకరమైన' రాజకీయాలు నడుస్తున్న కాలంలో, ఏ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ, ప్రతిపక్షాల నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు తాము అసెంబ్లీలో తమ వాగ్ధాటితో తమను గెలిపించిన ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వాలతో కొట్లాటకు దిగిన సరే తమ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు ఓ రకంగా యుద్ధమే చేసేవారు. అధికారంలో ఉన్న ప్రభుత్వం సైతం ప్రతిపక్ష ఎమ్మెల్యేలను తగిన రీతిలో గౌరవిస్తూ, విధానపరంగా నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఏ నిధులు అయితే మంజూరు చేయాల్సి ఉంటుందో కచ్చితంగా ఆ నిధులను మంజూరు చేసేవారు. కానీ ప్రస్తుత కాలంలో అధికారంలో ఉంటేనే తప్ప తమ మనుగడ ఉండదనే భ్రమలో మునిగిపోయిన ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు, తమను నమ్మి తమ పార్టీ సిద్ధాంతాలను నమ్మి తమను గెలిపించిన ప్రజలను గాలికొదిలేసి కేవలం అధికారంలోనే ఉంటే నే, అభివృద్ధి జరుగుతుందని ఓటర్లను బోల్తా కొట్టిస్తూ అధికార పార్టీ పంచన చేరుతుండడంతో ఓటర్లు వీరి పట్ల ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు :**

ఏదో ఒక రకంగా, ఎంతో కొంత మెజార్టీతో అధికారాన్ని, చేపడుతున్న పార్టీలు ప్రజాస్వామ్య విధానాలకు విరుద్ధంగా, తాము 2లో..

# తెలంగాణలో పరిశ్రమల స్వర్ణయుగం

- బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఎంపీ నామ
- 9 ఏండ్లలో 17 లక్షల మందికి ఉపాధి
- ఐటీలోనూ తెలంగాణ మేటి
- మారిన తెలంగాణ ముఖ చిత్రం



**ఖమ్మం, జూన్ 06(మనం బ్యూరో) :** సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రపంచంలోనే నెంబర్ వన్ పారిశ్రామిక విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తూ అభివృద్ధి పథంలో దూసుకు పోతుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పారిశ్రామిక దినోత్సవం లో భాగంగా మంగళవారం ఇక్కడ ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. కేంద్రం వివక్ష చూపినా అద్భుత పారిశ్రామిక ప్రగతిని సాధించామని చెప్పారు. సీఎం కేసీఆర్, కేటీఆర్ అవిరళ కృషి వల్ల నేడు తెలంగాణ పరిశ్రమలకు స్వర్ణయుగంగా మారిందన్నారు. 9 ఏండ్లలో సీఎం కేసీఆర్ తెలంగాణాను 23 వేల పరిశ్రమలకు అడ్డాగా మార్చారని అన్నారు. ఈ పరిశ్రమల ద్వారా 17 లక్షల మందికి ఉపాధి కల్పించడం జరిగిందని నామ పేర్కొన్నారు. పెట్టుబడులకు స్నేహ పూర్వక హస్తాన్ని అందిస్తున్న ఫలితంగా ఇబ్బడిముబ్బడిగా పరిశ్రమల స్థాపన జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఐటీ, ఔషధాలు, ఆహార శుద్ధి, విమానయానం తదితర 2లో..

# అవకాశాలను అందిపుచ్చుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- అవకాశాలకు స్వర్గధామం భద్రాద్రి జిల్లా
- టిఎస్ ఐపాస్ ద్వారా ఇప్పటి వరకు 22,956 కోట్లతో 429 యూనిట్లకు అనుమతులు
- 274 యూనిట్లుకు 26.29 కోట్లు రాయితీలు మంజూరు

వివరాలు 10లో..

# గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లు

50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

ఖమ్మం కలెక్టర్ విపి గౌతమ్

వివరాలు 10లో..



## టీబీజీకేఎస్‌కు సామా శ్రీనివాసరెడ్డి రాజీనామా



**మణుగూరు జూన్ 6 (మనం న్యూస్):** తెలంగాణ ఉద్యమ సమయంలో కార్మికుల సమ్మిళితం, అనుబంధ యూనియన్ అయిన టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బలోపేతానికి విశేష కృషి చేసి, పీవీ కాలనీలోని యూనియన్ కార్యాలయ నిర్మాణంలో ప్రధానపాత్ర పోషించి కార్మికుల గుండెల్లో ముద్ర వేసుకున్న సామా శ్రీనివాసరెడ్డి టీబీజీకేస్ కు ఝలక్ ఇచ్చారు. రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. రాజీనామాను అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కేంద్ర నేతలు మిరియాల రాజిరెడ్డి, కెంగర్ల మల్లయ్య, వెంకట్ రావులకు పంపినట్లు ఆ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ... తె. బొ. గ. కా సంఘం మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్, లెవన్ మెన్ కమిటీ సభ్యుడిగా అధికారుల, యూనియన్ పెద్దల సహకారంతో సుదీర్ఘ కాలం కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశాననీ పేర్కొన్నారు. పీవీ కాలనీలోనీ యూనియన్ కార్యాలయ నిర్మాణంలో తనకు సహకారం అందించిన మణుగూరు కార్మికులకు, కార్మిక సమస్యల పరిష్కారానికి సహకారం అందించిన అధికారులకు, తనతో నడిచిన కార్మికులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సేవకు అంకితమై, ఆమోదయోగ్యమైన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్పంచుకోదలిచానని ఇదే స్ఫూర్తి ని, సహకారాన్ని కార్మికులు అందిస్తారని ఆకాంక్షిస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## బడిబాట ప్రచారంలో జాస్తి – ఆచరణలో నాస్తి

### పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి పృధ్వీ



**ఇల్లందు, జూన్ 06 (మనం న్యూస్) :** ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్వహించే బడిబాట కార్యక్రమం ప్రచారంలో జాస్తి ఆచరణలో నాస్తి అన్న చందంగా కొనసాగుతుందని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంపాటి పృధ్వీ విమర్శించారు. ఇల్లందు పట్టణంలోని ఎల్లన్న విజ్ఞాన భవన్లో మంగళవారం నిర్వహించిన పిడిఎస్యు డివిజన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలనే లక్ష్యంతో నిర్వహించే ఈ కార్యక్రమం హంగు ఆర్భాటాలతో నిర్వహించినప్పటికీ ప్రభుత్వం ఆశించిన ఫలితాలను తీసుకురావడంలో వైఫల్యం చెందుతుందని వారు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాల కారణంగా విద్యారంగం భ్రష్టు పట్టిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అసౌకర్యాల నడుమ ఉపాధ్యాయులు లేకుండా కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులు విస్మరించే విషయాన్ని గమనించకుండా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులు లేరనే సాకుతో 4600 పాఠశాలలు మూసివేసి విద్యారంగాన్ని ప్రాథమిక స్థాయిలోనే గొంతు నొక్కి వేస్తున్నారని వారు నిందించారు. ప్రభుత్వానికి విద్యారంగంపై చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతానికి కృషి చేయాలని,ప్రైవేటు పాఠశాలల గుర్తింపును రద్దుచేసి వాటిని ప్రభుత్వమే నడిపించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిడిఎస్యు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు యనగంటి వంశవర్ధన్,భానోత్ నరేందర్ డివిజన్ నాయకులు పార్థసారథి,సాయి,గంగాధర గణేష్ తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

### మాదినేని సునీత ప్రసాద్ దంపతులకు సన్మానం

**వైరా టౌన్, జూన్ 6(మనం న్యూస్) :** లయన్స్ క్లబ్ సభ్యులు కౌన్సిలర్ మాదినేని సునీత దుర్గాప్రసాద్ దంపతులు పెళ్లి రోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా లయన్ విడిజి గవర్నర్ 2 నంబూరు మధు మాట్లాడుతూ పెళ్లిరోజు సందర్భంగా మాదినేని సునీత దుర్గాప్రసాద్ దంపతులు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని నంబూరు మధు విజయ రాణి దంపతుల తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతోజ్ నాగేశ్వరావు, రంగా సత్యనారాయణ, మరికంటి శివ, పుప్పాల అనంతరామయ్య, కర్ణాటి హనుమంతరావు, కన్నెగంటి హుస్సేన్ ,నల్లమోతు లక్ష్మీనారాయణ, సాధం సాయి తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పేరుతో వచ్చే అసత్య ప్రచారాలు నమ్మొద్దు

### ఫేక్ అకౌంట్ తో సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు

### కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్



**ఖమ్మం, జూన్ 6(మనం బ్యూరో) :** సోషల్ మీడియాలో జిల్లా కాంగ్రెస్ పేరుతో ప్రచారం అవుతున్న తప్పుడు వార్తలను నమ్మొద్దని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు ఖమ్మం డిసిసి పేరుతో ఫేక్ ఫేస్బుక్ అకౌంట్ క్రియేట్ చేశారని, దానికి డిసిసికి సంబంధం లేదని, అందులో వచ్చే వార్తలను ప్రచారాలను నమ్మొద్దని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఎవరు ఇలాంటి పోస్టులను నమ్మొద్దని వాటిని వేరే గ్రూపులలో కూడా షేర్ చేయవద్దని కోరారు. అదేవిధంగా పార్టీ గ్రూప్ లలో అడ్మిన్ కాని, ఇతర సభ్యులు కాని మన పెద్ద నాయకుల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయరాదనీ, ఆ విధంగా పోస్ట్ లు పెట్టినచో వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొంటామని,క్రిమినల్ కేసులు కూడ పెడతామని తెలిపారు. ముఖ్యంగా జిల్లా కాంగ్రెస్ పేరు మీద, డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ పేరు కొన్ని వాట్సాప్ గ్రూపులు ఉన్నాయని, తక్షణమే గ్రూప్ ల పేరు మార్చు కోవాలని, ఆ గ్రూప్ లలో అధినాయకత్వం పై వచ్చే అనుచిత వ్యాఖ్యల విషయంలో గ్రూప్ అడ్మిన్ లపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడునని, క్రిమినల్ కేసులు కూడ పెడతామని తెలిపారు. కాంగ్రెస్ ఒక కుటుంబమని, ఇక్కడ అందరూ సమానమే అని, పార్టీ ఎదుగుదల, అభివృద్ధిని చూసి ఓర్వలేని కొందరు వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడు తున్నారని వారిపై కేసులు నమోదు చేయించి చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు ఇలాంటి అసత్య ఆరోపణలు నమ్మకుండ అందరం కలిసి సమిష్టిగా పనిచేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 కి 10 సీట్లు గెలిచి ప్రత్యేక తెలంగాణ ఏర్పరిచిన సోనియమ్మకు బహుమతి ఇద్దామని పేర్కొన్నారు.

## ఘనంగా డాక్టర్ కోటా రాంబాబు జన్మదిన వేడుకలు








**మధిర,జూన్6(మనం న్యూస్):** ప్రముఖ వైద్యులు, పొంగులేటి శ్రీనన్న అనుచరులు, మధిర నియోజకవర్గంలోని ప్రజా అభిమానాన్ని చూరగున్న నాయకులు డాక్టర్ కోటా రాంబాబు జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. ప్రస్తుతం మధిరలో ఉన్న రాజకీయాల్లో తనకంటూ ప్రజల్లో ఒక సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న కె.వి.ఆర్ హాస్పిటల్ అధినేత, రాష్ట్రంలోనే సంచల నాయకుడు ప్రజానాయకుడు, ప్రజలంటే ప్రాణమిచ్చే పొంగులేటి శ్రీనన్న అనుచరుడు డాక్టర్ కోటా రాంబాబు జన్మదిన సందర్భంగా మధిర శ్రీనన్న క్యాంప్ కార్యాలయంలో దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి శుభాకాంక్షలను అభిమానులు, నాయకులు తెలియజేశారు. అనంతరం భారీ బైక్, కార్ ,ఆటోల ర్యాలీతో క్యాంప్ కార్యాలయం నుండి మధిర మెయిన్ రోడ్ మీదిగా అంబేద్కర్ సెంటర్ కు ర్యాలీ చేరుకొని అంబేద్కర్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి కోట రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ రాంబాబు పుట్టినరోజు వేడుకలలో తరలివచ్చిన అభిమానులను చూసిన ప్రజలు మధిర నియోజకవర్గంలో పొంగిలేటి శ్రీనన్న అనుచరుడు రాంబాబు అన్నకు భవిష్యత్ రాజకీయాలలో ప్రజల బ్రహ్మరథం పట్టనున్నట్లు మధిర ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. డాక్టర్ రాంబాబు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మధిర లో అన్నదాన కార్యక్రమాలు ,పలు సేవా కార్యక్రమాలను రాంబాబు, పొంగిలేటి అభిమానులు నిర్వహించారు.

## బ్రిజ్ భూషణ్ ను కఠినంగా శిక్షించాలి



**కారేపల్లి, మే6 (మనం న్యూస్) :** మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులకు గురి చేసిన ఎంపీ బ్రిజ్ భూషణ్ ను శిక్షించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్ డిమాండ్ చేశారు. మంగళవారం సింగరేణి మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి కీర్తి కిరీటాలు తెచ్చిపెట్టే రెజ్లింగ్ మహిళలపై ఉత్తర ప్రదేశ్ ఎంపీ రెజ్లింగ్ సమైక్య అధ్యక్షుడు బ్రిజిభూషణ్ దేశం మొత్తం సిగ్గుపడే విధంగా లైంగికంగా వేధించటం కేంద్ర ప్రభుత్వం సిగ్గుపడాల్సిన అంశం అన్నారు. బేటి బచావో అంటూ ఆడపిల్లల సంరక్షణ కోసం చట్టాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తమ పార్టీలో ఆడవారిని సంగీకంగా వేధింపులకు గురి చేసే వ్యక్తులను కాపాడడం ఎంతవరకు సభబు అన్నారు. గత నాలుగు నెలల నుండి దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డులో రెజ్లింగ్ మహిళలు వారికి మద్దతుగా అన్ని ప్రజా సంఘాలు నిరసన కార్యక్రమం చేస్తున్న ఇంతవరకు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వెంటనే బ్రిజ్ భూషణ్ ను ఎంపీగా అనార్హుడిగా ప్రకటించి, పదవి నుండి తొలగించి చట్టపరంగా శిక్షించి రెజర్లకు న్యాయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, పిఓడబ్ల్యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వై జానకి, బి వీరు, డి రామ్మూర్తి, నరేష్, సురేష్, గడ్డం వెంకన్న, ఎర్రయ్య, శివయ్య, కావేటి నాగేశ్వరరావు, అలెం గురవయ్య, చంద్రయ్య, బైరుమళ్ల లక్ష్మయ్య, అలెం సుగుణ, మంగమ్మ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు

# కేసీఆర్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే దశాబ్ది ఉత్సవ సంబరాలు




**ఇల్లందు, జూన్ 06 (మనం న్యూస్):** ఇల్లందు మండలం రేపల్లెవాడ నిజాంపేట గ్రామాల ఉపాధి హామీ కూలీలు కేసీఆర్ ప్రభుత్వం పై మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజా పంత ఇల్లందు డివిజన్ కార్యదర్శి నాగిని రాజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు రేసు బోసు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తమ అసమర్ధ పాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు తెలంగాణ సంబరాల పేరుతో విందులు వినోదాల నిర్వహిస్తున్నారని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నేతలు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని సాధించింది ఏమీ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ లక్ష్యం కోసమైతే తెలంగాణ ప్రజలు పోరాడి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారో ఆ ఆకాంక్షలు నేటికీ నెరవేరలేదని రోదించారు.తెలంగాణ రాష్ట్రం వస్తే మన భూములు,నీళ్లు, నిధులు ఉద్యోగాలు వస్తాయని భావించి తెగించి పోరాడితే ఉద్యమ ఫలాలు కొందరికి మాత్రమే దక్కాయని ఆవేదన వ్యక్తం చేశారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,రైతు రుణమాఫీ, దళితులకు మూడు ఎకరాల భూమి అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇంటికో ఉద్యోగం లాంటి అనేక సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయని నిందించారు. ఎన్నికల కోసం పథకాలను ప్రవేశపెట్టడం గద్దె ఎక్కిన తర్వాత పథకాల గొంతు నొక్కి వేయడం కేసీఆర్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. ఉద్యమ ఆకాంక్షలు నెరవేరాలంటే ప్రజలు పోరాటాలలో భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ నాయకులు గంగాధర భాస్కర్ అధ్యక్షత వహించగా ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# తాత గురవయ్యకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**కారేపల్లి రూరల్, మే6 (మనం న్యూస్) :** టి యు డబ్ల్యూ జే (ఐజేయు) ఖమ్మం జిల్లా నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ తాత శ్రీనివాసరావు తండ్రి తాత గురువయ్య (85)కు మంగళవారం రాష్ట్ర సభ్యులు లావుడియా రాములు నాయక్ నివాళులు అర్పించారు. మంగళవారం గురవయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే విశ్వనాథపల్లి గ్రామంలోని గురవయ్య మృతదేహాన్ని సందర్శించి కులమాలలు వేసి నివాళులర్పించారు. గృహకుమార్ తాత శ్రీనివాసరావు సీనియర్ జన్మదిన కొనసాగుతున్నారు. తాతా శ్రీనివాసరావును పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షకార్యదర్శులు పెద్దబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, మండల రైతు బంధు కన్వీనర్ ఈసాల నాగేశ్వరరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, నాయకులు కృష్ణ రెడ్డి, చాగంటి కోటయ్య, సర్పంచ్ మాలోత్ కిషోర్, సొసైటీ డైరెక్టర్ మర్శకట్ల రోశయ్య, భూక్య రాంకిషోర్ నాయక్, యువజన అధ్యక్షులు ఎర్రబెల్లి రఘు, తెలంగాణ ఉద్యమకారుడు జూపల్లి రాము, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాణోత్ కోటి, గ్రామ శాఖలు బాణోత్ రూప్ల, జాల సాంబ, బాణోత్ వీరన్న(చక్రం), బాణోత్ భాస్కర్, కార్యాలయం ఇంచార్జి తొగరు శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారుల మన్ననలు పొందుతున్న భద్రాది బిడ్డ



**భద్రాచలం, జూన్ 6 (మనం న్యూస్):** ఉద్యోగంలో చేరిన రెండు సంవత్సరంలోనే జిల్లా ఉన్నతాధికారుల నుంచి మన్నలను అందుకుంటున్నారు భద్రాద్రి ఆడపడుచు కొలగాని శ్వేత. వివరాలకు వెళ్తే... భద్రాచలం పట్టణానికి చెందిన కోలగాని శ్వేత కష్టపడి చదివి పోలీస్ శాఖలో సబ్ ఇనస్పెక్టర్ గా విధులు నిర్వహిస్తోంది. తండ్రి రమేష్ విద్యుత్ శాఖలో అవుట్సోర్సింగ్ బేసిక్ పై పనిచేస్తూ కూతురు శ్వేతని ఉన్నత చదివించారు. తండ్రికి వచ్చే అరకొర జీతంతోనే కుటుంబ జీవించాలి. ఆ కష్టాన్ని అర్థం చేసుకున్న శ్వేత ఉద్యోగానికి కావలసిన అన్ని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేది .అందులో భాగంగానే 2020 లో పోలీస్ శాఖలో సబ్ ఇన్స్పెక్టర్ విధుల్లో చేరింది .అప్పటినుంచి బాధ్యతాయుతంగా పనిచేస్తూ జిల్లా ఉన్నతాధికారుల నుంచి అనేక ప్రశంసలు అందు కుంటుంది. ములుగు స్టేషన్ లో పనిచేస్తున్న కాలంలో మేడారం సమ్మక్క , సారలమ్మ జాతర సందర్భంగా శ్వేత అప్రిసియోట్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది .ప్రస్తుతం మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు పోలీస్ స్టేషన్లలో పనిచేస్తుంది తెలంగాణ రాష్ట్ర దశాబ్ది విజయోత్సవ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ ద్వారా అప్రిసియోట్ సర్టిఫికెట్ తీసుకోవడం జరిగింది. విధుల్లో చేరిన తక్కువ సమయంలోనే జిల్లా ఉన్నతాధికారి నుంచి లెసన్స్ అందుకోవటం పట్ల పట్టణ ప్రముఖులు, బంధువులు, స్నేహితులు శ్వేతాకు అభినందనలు తెలియజేస్తున్నారు.

# పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరం

## సీఎం రిలీఫ్ పండు చెక్కు అందజేత



**ఆళ్లపల్లి, జూన్ 6 (మనం న్యూస్):** ప్రభుత్వ విప్పు పినపాక శాసనసభ్యులు ఎమ్మెల్యే రేగ కాంతారావు ఆదేశాల మేరకు మండల పరిధిలోని మర్కోడు గ్రామం నికి చెందిన తాళ్లపల్లి రంజిత్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును జడ్పిటిసి కొమరం హనుమంతరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు, సర్పంచుల సంఘం అధ్యక్షులు కొమరం శంకర్ బాబు, చేతుల మీదుగా అందించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమం పథకాలు అమలు చేస్తున్నారని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పేదలకు ఒక వరం అని అన్నారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు యాసారపు బాబు, మార్కోడు గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి రవి కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి రాంబాబు, సర్పంచులు పాయం వెంకటనారాయణ, కొమరం నరసింహారావు, తాళ్లపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలను విస్మరించిన కేంద్రం



**కారేపల్లి రూరల్, మే6 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాల గడుస్తున్న విభజన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నేటికీ వివక్ష చూపిస్తూనే ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని విశ్వనాథపల్లి గ్రామంలో సింగరేణి మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఫోటో ప్రసాద్ మాట్లాడుతూ విభజన హామీలైన బయ్యారం ఉక్కు పరిశ్రమ, రైల్వే కోచ్ ఏర్పాటు, మూతబడిన అనేక పరిశ్రమల పునరుద్ధరణ అలాంటి కార్యక్రమాలు చేపడుతామని పాలక ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నేటికీ ఆచరణకు నోచుకోలేదన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించడంలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంతో జూన్ 11వ తేదీన ఖమ్మంలో ప్రజాగర్జన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజలందరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ బాధ్యులు ఎర్రబాబు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు ఏపూరి లతా దేవి, మండల నాయకులు వడ్డే వెంకటయ్య, మంగు, ధనలక్ష్మి, అమీర్, అప్రము, భాగం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ



**మధిర, జూన్ 6 ( మనం న్యూస్):** మండల పరిధిలోని ఆత్కూర్ గ్రామంలో సుమారు 2.0 లక్షల రూపాయల తో యంపిపి నిధులతో మీనుగు రామకృష్ణ ఇంటి నుంచి పిక్కిలి రాము ఇంటి వరకుసిమెంట్ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో ఎటువంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టవలసిందిగా సదర్ కాంట్రాక్టర్కు సూచించారు.కొత్త సిమెంట్ రోడ్డు నిర్మించటం పట్ల ఆ ఏరియా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తు సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ కీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంభంపాటి చిట్టి బాబు , యం పి టి సి మీనుగు పాండురంగారావు ,వార్డు మెంబర్ కృష్ణ ,లాల్ , పంచాయతీ కార్యదర్శి వేముల కిరణ్ కుమార్ , పంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహనా సదస్సు



**ఎర్రుపాలెం ,జూన్ 6 ( మనం న్యూస్):** చైల్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ఆధ్వర్యంలో ఎర్రుపాలెం గ్రామం సర్పంచి మొగిలి అప్పారావు సహకారంతో స్థానిక జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు సంపూర్ణ సురక్ష హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో ముందుగా లింక్ వర్కర్స్ స్కీం సూపర్వైజర్ నిరోషా మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వారి యొక్క హెచ్ఐవి స్థితిని తెలుసుకునేందుకు వీలుగా ఈ యొక్క క్యాంపెనింగ్ ఉద్దేశమని తెలపడం జరిగింది. ప్రతి ఒక్కరూ కూడా హెచ్ఐవి స్థితి తెలుసుకునేందుకు వీలుగా హెచ్ఐవి రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు .గ్రామ సర్పంచ్ మొగిలి అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ఒక్క కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని మన యొక్క గ్రామాన్ని హెచ్ఐవి రహిత గ్రామంగా తీర్చిదిద్దుకునే దిశగా అందరూ కలిసి నడవాలని తెలిపారు గ్రామ కార్యదర్శి నంది శెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ వచ్చే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ కూడా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో గ్రామానికి అందించాలని ఇలాంటి వినూత్న కార్యక్రమాల ద్వారా హెచ్ఐవి అవగాహన అందరికీ చేరవేయాలని తెలపడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మొగిలి అప్పారావు , కార్యదర్శి నందిశెట్టి నాగేశ్వరరావు మెడికల్ ఆఫీసర్ ఏం రవి రాజా , లింక్ వర్కర్స్ స్కీం సూపర్వైజర్ ది.నిరోషా , లింక్ వర్కర్స్ సుశీల , వెంకటేశ్వర్లు , ఏఎన్ఎం, ఆశా వర్కర్స్, గ్రామస్తులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలోనే చెరువులకు మహర్దశ

## మిషన్ కాకతీయతో పునరుద్ధరణ
## కేసీఆర్ పాలనలో రైతాంగానికి న్యాయం
## ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



**కరకగూడెం జూన్ 6 (మనం న్యూస్):** కరకగూడెం మండలం లోని సమత్ భట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తన గ్రామమైన కుర్నవల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల 8వ తేదీ నాడు ఊరూరా చెరువుల పండగ ఏర్పాట్లకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ నాడు జరిగే ఊరురా చెరువుల పండుగను గ్రామపంచాయతీలు నీటిపారుల శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని చెరువు వద్ద కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు 22వ తేదీ వరకు జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములై కావాలని కోరారు. ఉమ్మడి పాలనలో పూడిక నిండి , కట్టలు దెబ్బతిని శిథిలమైన చెరువులో స్వరాష్ట్రంలో మహర్దశ వచ్చింది సీఎం కేసీఆర్ పాలనలోనే రైతాంగానికి న్యాయం జరిగింది అని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే మిషన్ కాకతీయ పథకానికి అంకురార్పణ చేసి చెరువులు, కుంటలను పునర్దించారన్నారు.దీంతో తెలంగాణ రాష్ట్రంలో లోని అన్ని చెరువులు ఎండాకాలంలోనూ జలకళతో ఉట్టి పడుతున్నాయని చెప్పారు, చెరువులు బాగుంటేనే రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలు బాగుంటారని అన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. గత ప్రభుత్వాలు గత పాలకులు అభివృద్ధిని పట్టించుకునే పాపను పోలేదు అన్నారు.పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామన్నారు ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అన్వర్, పార్టీ నాయకులు, ప్రసాద్, సత్యనారాయణ, రేగా సత్యనారాయణ,సందీప్ రెడ్డి కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు కొరియర్ల అరెస్ట్

## – జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 6 (మనంప్రతినిధి):** చర్ల పోలీసులు , భద్రాద్రి కొత్తగూడెం స్పెషల్ పార్టీ పోలీసులు మరియు 141 బెటాలియన్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీలలో భాగంగా చర్ల మండలం , దేవనగరం సమీపంలో ముగ్గురు మావోయిస్టు కొరియర్లను అరెస్టు చేయడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి మీడియా సమావేశంలో వెల్లడించారు.మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అరెస్టు కాబడిన నిషేధిత మావోయిస్టు పార్టీ కొరియర్ల వివరాలను వెల్లడించారు.చర్ల మండలం, దేవనగరం పూనెం నాగేశ్వరరావు (31), చర్ల మండలం .ఉంజుపల్లి గ్రామానికి చెందిన దేవనూరి మల్లిఖార్జునరావు (40) బీజాపూర్ జిల్లా . పామేడ్ అంబేద్కర్ పారా వెళ్లేపోగుల ఉమాశంకర్ (43) ముగ్గురు వ్యక్తులు గత సంవత్సర కాలంగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ పామేడు ఏరియా కమిటీకి మరియు మావోయిస్టు బెటాలియన్ కు కొరియర్లుగా పని చేస్తూ వారికి కావాల్సిన సామాగ్రిని అందజేస్తున్నారు . ఇదే క్రమంలో గత నాలుగు నెలల క్రితం మావోయిస్టు పార్టీ నాయకుల ఆదేశాల మేరకు విజయవాడ నుండి డ్రిల్లింగ్ మిషన్ కొనుగోలు చేసి సరఫరా చేశారు . ప్రస్తుతం పేలుడు పదార్థాలను డ్రోన్ ను మరియు ఒక లేత్ మిషను మావోయిస్టు పార్టీ నాయకుల ఆదేశాల మేరకు సరఫరా చేయడానికి వెళుతూ పోలీసులకు పట్టుబడ్డారని తెలిపారు.స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు : 10 జిలెటిన్ స్టిక్స్ , 160 మీటర్ల కార్డెక్స్ వైర్ ,5 ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, 1 డ్రోన్ 1 లేత్ మిషన్ నుస్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని సహించేది లేదని, ఇప్పటి వరకు చాలామందిని జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని, పట్టుబడిన వారి వద్ద నుండి ఇప్పటివరకు చాలా వస్తువులను , ప్రేలుడు సామాగ్రిని కూడా రికవరీ చేయడం జరిగిందని, సంఘవిద్రోహక శక్తులైన నిషేధిత మావోయిస్టు పార్టీకి ఎవరైనా సహకరిస్తే , వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలాంటి వారిని గుర్తించడం కూడా జరుగుతుంది . ఇలాంటి ఖరీదైన వస్తువులను , పేలుడు సామాగ్రిని కొనుగోలు చేయడానికి సిద్ధాంతాల పేరుతో అడవిలో తిరిగే నిషేధిత మావోయిస్ట్ పార్టీ నాయకులకు డబ్బులు ఎక్కడ నుండి వస్తున్నాయి ? ఏజెన్సీ ప్రాంత ఆదివాసి ప్రజలను , కాంట్రాక్టర్లను బెదిరిస్తూ వారి వద్ద నుండి దౌర్జన్యంగా డబ్బులను వసూలు చేస్తూ మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులు విలాసవంతమైన జీవితాలను గడుపుతూ పబ్బం గడుపుకుంటున్నారని ఎస్పీ ఆరోపించారు. బలవంతపు వసూళ్లకు పాల్పడుతూ , ఆ డబ్బుతో పోలీసు బలగాలను హతమార్చాలనే ఉద్దేశ్యంతో ఈ పేలుడు పదార్థాలను కొనుగోలు చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకునే నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నాయకులు వారి ఉనికిని చాటుకునేందుకు కొంతమంది వ్యక్తులను కొరియర్లుగా మార్చుకొని వారి చేత పేలుడు పదార్థాలు , నిత్యావసర వస్తువులు మరియు ఇతర సామాగ్రిని తెప్పించుకుని విధ్వంసకర ఘటనలకు పాల్పడుతున్నారని ఎస్పీ తెలిపారు. అమాయకపు ఆదివాసీ ప్రజలు , మూగజీవాలు సంచరించే ప్రదేశాలలో ల్యాండ్ మైండ్స్ , బూబి ట్రాప్స్ లాంటి ప్రమాదకర సామాగ్రిని అమర్చి , వారి ప్రాణాలకు ముప్పు కలిగే విధంగా చేస్తూ నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, గతంలో మావోయిస్టుల దుశ్చర్యల కారణంగా ఎన్నో మూగజీవాలు ప్రాణాలను కోల్పోవడం, కొంతమంది అమాయక ఆదివాసీలు తమ శరీర భాగాలను కోల్పోయి విగత జీవులుగా మారడం జరిగింది . నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ కదలికలపై ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందిచాలని ఎస్పీ కోరారు. తెలంగాణ – చత్తీస్ ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో పలు విధ్వంసకర ఘటనలకు ప్రయత్నిస్తూ , తమ ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తూ అమాయక ఆధివాసిలను ఇబ్బందులకు గురిచేయడమే కాక , ఆధివాసి ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారు . ఇటువంటి నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ సభ్యులపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఎస్పీ హెచ్చరించారు.

# మండలంలో ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు విస్తృత పర్యటన



**దమ్మపేట, జూన్ 6(మనం న్యూస్) :** మండలంలో మంగళవారం జరిగిన పలు కార్య క్రమాల్లో అశ్వారావు పేట శాసనసభ్యులు మెచ్చ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా పెద్దగొల్లగూడెం గ్రామంలో పాశం రమణయ్య– సుభద్ర దంపతుల మనవడు(పాశం చరణ్ – శిరీష దంపతుల కుమారుడు) సాంకేత్ అన్నప్రాసన వేడుకలో పాల్గొనీ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జలగం వాసు,రావుల శ్రీను, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం రాచురిపల్లి గ్రామంలో సోయం బాబు – రుక్మిణీ దంపతుల కుమార్తె అరుణ వివాహ వేడుకలో పాల్గొనీ ఆశీర్వదించారు. లచ్చాపురం గ్రామంలో సర్పంచ్ తోట రాజు ఆహ్వానం మేరకు వారి నూతన ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అంకత ఉమా మహేశ్వరరావు, మాజీ ఎంపీపీ అల్లం వెంకమ్మ, ఎంపీటీసీ నాయుడు శ్రీను, సర్పంచ్ రూప సింగ్, పాశం సుగుణ, పాశం ప్రసాద్, రావూరి వీరయ్య, కోట కాన్నారావు, సోయం బాబు, గోవింద్ రావుపాల్గొన్నారు.

# ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

## – సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపు




**ఏన్కూరు, జూన్ 6(మనం న్యూస్):** ఈ నెల 11న కొత్తగూడెంలో నిర్వహించ తలపెట్టిన ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోటు ప్రసాద్ మాట్లాడుతూ.. దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ప్రజల మధ్య విద్వేషాలను సృష్టిస్తూ, మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ, ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. పోడు భూమి సాగుచేసుకుంటున్న పొడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి, గృహాలు నిర్మిచాలని, కాంట్రాక్టు ఉద్యోగులను పర్మెనెంట్ చేయాలని, సింగరేణిని పరిరక్షించాలన్న తదితర అంశాలపై ఈనెల 11న కొత్తగూడెంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబాబు, సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, జిల్లా సమితి సభ్యులు అమరనేని వీరభద్రం, మండల నాయకులు పెరబోయిన బంగారి, యాలమద్ది రామారావు, సంగీతారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా 10 వ రోజు గడప, గడపకు కాంగ్రెస్

## మణుగూరు మండల అధ్యక్షుడు పిరినాకీ నవీన్



**మణుగూరు, జూన్ 6 (మనం న్యూస్) :** మణుగూరు మండలం, విప్పల సింగారం గ్రామపంచయతీ లో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ ఆధ్వర్యంలో భారత్ జోడో యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతులకు వరంగల్ డిక్లరేషన్ , నిరుద్యోగులకు హైద్రాబాద్ డిక్లరేషన్ను నియోజకవర్గ కోర్డినేటర్ కాటీబోయినా నాగేశ్వరావు పాల్గొని గడప గడప కు తిరిగి వివరించారు. బి ఆర్ ఎస్, బిజెపి దూర్మార్గ పాలనను అంతమోదించాలని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మను మరిచిన ఈ రాజకీయ నాయకులను బుద్ధి చెప్పాలన్నారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే 500రూ కు గ్యాస్,రైతు రుణ మాఫీ,గిట్టుబాటు ధర,2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగభృతి, ఇందిరమ్మ ఇల్లు వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి పేదల కష్టాలు తీరుస్తుంది అని గడప గడప తిరిగి వివరించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ,మండల ఉపాధ్యక్షులు పాల్వంచ రాములు,పాల్వంచ శ్రీను,మైనార్టీ అధ్యక్షులు షేక్ లతీఫ్,పార్వతి, నవీన్, లాలు, నాగరాజు, పవన్ స్థానికీలు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజా ఆకాంక్షల దీక్ష దివస్‌ను జరుపుదాం




**తిరుమలాయపాలెం, జూన్ 6(మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగి జూన్ రెండు కు దశాబ్దమైందని, రాష్ట్రం కోసం ఏ ఆకాంక్షల కోసం వందలాదిమంది బలిదానాలు చేశారో ఆ ఆశలు, ఆకాంక్షలు ఈ పదేళ్లలో నెరవేరలేదని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకులు కమ్మ కమిటీ నాగేశ్వరరావు విమర్శించారు. మంగళవారం పిండిప్రోలు గ్రామంలో, రాయల వెంకట నారాయణ భవనంలో,డివిజన్ నాయకులు సోమనపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షతన,పార్టీ రాష్ట్ర మహాసభల పిలుపుమేరకు,తెలంగాణ ప్రజా ఆకాంక్షల దీక్ష దివస్ అనే అంశంపై పార్టీ మండల ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ జరిగింది. కమ్మ కమిటీ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ కోటి ఆశలతో విద్యార్థులు యువకులు, ఉద్యోగులు సకలజనులు తెలంగాణ కోసం ఉద్యమించారని తమ ఉద్యోగాలు తమకే వస్తాయని ఇంటికో ఉద్యోగం వస్తుందని ఆశపడ్డారని, వారి ఆశలు నిరాశపర్చిన కెసిఆర్ మోసగాడుగా, నమ్మకద్రోహిగా మారారని ఆయన విమర్శించారు. విద్యారంగం కార్పొరేట్ పడగలనుంచి బయట పడలేదని,తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగం అనే పదమే ఉండదని,చెప్పిన మాట నెల బెట్టుకోలేదని, ఫారెస్ట్ లో పోడు భూములపై తమకు హక్కులు దఖలు పడతాయని నమ్మి మోసపోయారని, ఎస్సీ ఎస్టీలకు మూడు ఎకరాల భూమి వస్తుందని, రైతు రుణాలన్నీ రద్దు అవుతాయని,రేషన్ కార్డులు,ఇండ్లు, అందరికీ వస్తాయని ఆశపడి మోసపోయారని ఆయన అన్నారు. నీళ్లు నిధులు నియామకాలు లాంటి తమ అవసరాలు తీరుతాయని, తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామిక హక్కులు వెలసిల్లుతాయని నమ్మి మోసపోయారని ఆయన అన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచలేదని పరిపాలన కేంద్రంగా ఏకపక్షంగా సాగుతున్నదని అవినీతి పెరిగిందని బయటి శక్తుల ప్రాబల్యమే కొనసాగుతున్నదని ప్రజాస్వామ్య హక్కులు హరించబడుతున్నాయని ఆయన అన్నారు. పార్టీ జిల్లా నాయకులు ఆర్ శివలింగం మాట్లాడుతూ,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ధరణి వెబ్సైట్ అవకతవకలను వెంటనే సరి చేయాలని ఉపా చట్టం రద్దు చేయాలని ప్రాజెక్టులకు పంట కాలవలు తీయాలని దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలని నిరుద్యోగులందరికీ 10 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బందెల వెంకయ్య మాట్లాడుతూ,పోడు భూములన్నిటికీ పట్టాలి ఇవ్వాలని గిజనేతర పేదలకు సాగుకు కల్పించాలని అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని ఇంటి స్థలాలు ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జూన్ 12న ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బానోతు శంకర్, పోలే పొంగు ఉప్పలయ్య, ఎడ్లపల్లి నవీన్, నామా అప్పారావు కొత్తపల్లి శివ, పులిగుజ్జు వెంకటస్వామి, రాఇండ్ల చిరంజీవి కలపాల జయమ్మ, గోకినపల్లి వెంకన్న బిల్లగిరి వెంకటేశ్వర్లు, తండా అంజయ్య, ఉన్నం వెంకటేశ్వర్లు, ఉన్నం రమేష్, చంటి, మధు, ఎం.ఎల్ ఎంకన్న తదితరులు పాల్గొన్నారు

# జీపుజాతా ను జయప్రదం చేయండి
## – సీఐటీయూ జిల్లా కోశాధికారి పద్మ పిలుపు




**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 6 (మనంప్రతినిధి) :** అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం జూన్ 16 నుండి 16 నుండి జరిగే రాష్ట్ర వ్యాప్త జీపుజాతను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా కార్యదర్శి జి పద్మ పిలుపు నిచ్చారు. బడ్జెట్ పెంచాలని. అంగన్వాడి ఉద్యోగులకు కనీస వేతనం 26 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని జూన్ 16 న ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్ర జీపు జాత ప్రారంభమవుతుందని, అన్ని జిల్లాలు, అన్ని ప్రాజెక్టులు తిరుగుతూ జూన్ 25, 26 రెండు రోజులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 11 ప్రాజెక్ట్ లు తిరుగుతుందని జాతాలో వచ్చిన సమస్యలను జులై 10న అంగన్వాడి ఆలిండియా డిమాండ్స్ డే సందర్భంగా నల్లచీరలుధరించి10 కె వాక్ 10 కిలో మీటర్ల పాదయాత్ర నిర్వహించి అనంతరం కలెక్టర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేయడం జరుగుతుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో ఈ జాతా ముగుస్తుందని తెలిపారు. అంగన్వాడీ జిల్లా కమిటి సమావేశం ఈసం.వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ హెల్పార్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి. పద్మ అంగన్వాడీ లకు పిలుపు నిచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడి ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న అన్ని రకాలా సమస్యలు పరిష్కారం చేయాలని కేంద్రం పెంచిన జీతం ఇవ్వాలని 2017 నుండి పెండింగ్లో ఉన్న టిఏడిఏలు ఇవ్వాలని లేని పక్షంలో ఈ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అద్యక్షులు కే బ్రహ్మాచారి, అంగన్వాడీ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయశీల, వీరభద్రమ్మ, తెలంగాణ రాష్ట్ర అధికారి వెంకటరమణ, జిల్లా కమిటి సభ్యులు పాతిమా సూరమ్మ, సావిత్రి, సారమ్మ , లలిత, సావిత్రి , జయమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

# రెజ్లర్స్ న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించాలని 2కె రన్
## టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి




**మధిర,జూన్6(మనం న్యూస్):** మహిళా రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడ్డ భారత రెజ్లర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ను తక్షణమే పదవి నుంచి తొలగించాలని అరెస్టు చేయాలని రెజ్లర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి డిమాండ్ చేసారు. అంతర్జాతీయ క్రీడారంగంలో ₹దేశ కీర్తి పతాకాన్ని ఘనంగా చాటిన రెజ్లింగ్ క్రీడాకారులు సాక్షి మాలిక్, వినీత్ పోగట్, బజరంగ్ పూనియా ల నేతృత్వంలో జరుగుతున్న రెజ్లర్ల ఈ పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలుపుతూ భారత క్రీడారంగంలో మహిళలను ప్రోత్సహించాల్సిన దానికి బదులుగా వేధింపులకు గురి చేసిన వ్యక్తిని వెనకేసుకురావడం, చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం అత్యంత బాధాకరం అని అన్నారు.రెజ్లర్లకు మద్దతుగా ఈ 2కె రన్ ను టీఎస్ యుటిఎఫ్ పూర్వ జిల్లా కార్యదర్శి నాయకులు తాళ్లూరి ఆంజనేయులు సంఘ పతాకాన్ని ఊపి ప్రారంభించారు.రెజ్లర్లకు మద్దతుగాతెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మధిర ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ రావిరాల లక్ష్మణరావు, మధిర ఎర్రుపాలెం మండలాల అధ్యక్షులు ఏ వినోద రావు, బి నాగరాజు లు మాట్లాడుతూ మహిళా క్రీడాకారులు విభిన్న పోటీల సందర్భాల్లో, బస ఏర్పాటు చేసే సమయాలలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ 2కె రన్ కార్యక్రమానికి హాజరైన కలయిక వాకర్స్ క్లబ్ నాయకులు ఇరుకుళ్ళ బాల కోటేశ్వరరావు, టివి రెడ్డి, వేమూరి సునీల్ కుమార్ లు మాట్లాడుతూ మహిళ మల్లయోధుల న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తూ బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.స్విమర్స్ క్లబ్ నాయకులు కొండూరు యలమందరావు, కంచపోగు ఆదాము,ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మీరా ఖాన్, సాంబయ్య, ఆశీర్వాదం, ఐలు జిల్లా ఉపాధ్యక్షులు దిరిశాల జగన్మోహన్రావులు మాట్లాడుతూ రెజ్లర్ల న్యాయమైన డిమాండ్స్ ను తక్షణమే పరిష్కరించాలని క్రీడల్లో మహిళా ప్రాతినిధ్యం పెరిగేలా ప్రభుత్వ చర్యలు ఉండాలని కోరారు.ఈ టూకే రన్ లో టీఎస్ యుటిఎఫ్ నాయకులు కార్యకర్తలు, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు, కలయిక వాకర్స్ క్లబ్, స్విమర్స్ క్లబ్ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలిపారు.

# జ్వర పీడిత గ్రామాలు పరిశీలించిన అడిషనల్ డీఎంహెచ్ఓ
## ఇంటింటి సర్వే నిర్వహించిన డాక్టర్ మధు



**కరకగూడెం జూన్ 6 (మనం న్యూస్):** అడిషనల్ డిఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. కరకగూడెం చుట్టూ గ్రామాలను పరిశీలించి ఇంటింటికి వెళ్లి బ్లడ్ శాంపిల్స్ ని తీసుకుని, వారు తాగు మంచినీళ్లు కూడా ల్యాబ్ కు పంపించారు. ప్రజల్లో ఇళ్లల్లో ఎక్కువ రోజులు నీళ్లను డ్రమ్ముల్లో నిల్వ ఉంచడం కానీ వాడి పడేసిన వ్యర్థాలను వారి ఇంటి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలు కాస్త వ్యక్తిగత శుభ్రత పరిసరాల శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. కీటక జనిత వ్యాధుల నివారణ జాగ్రత్తలు గురించి వివరించారు. మండలంలోని మడిపల్లి శివ కీర్తన మృతి గురించి విచారించారు. ఈ విచారణలో అమ్మాయి కామెర్లు , ఆనీ మియా , హెపటైటిస్ , ఫిట్స్, కిడ్నీలో రాళ్లతో మల్టీ ఆర్గాన్ వ్యాధూలతో బాధపడుతున్నట్లు గుర్తించారు.డి ఎం హెచ్ ఓ,ఇంకా డిఎంహెచ్ ఓ కరకగూడెం మండలం యొక్క జ్వరం పీడుతులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. నేటినుండి జిల్లా నుండి అదనపు డాక్టర్స్ ను వారికి సంబంధించిన వారిని కరకగూడెం కు పంపిస్తామని తెలిపారు.ఏవరైన జ్వరంతో బాధపడుతున్నట్లయితే ప్రభుత్వ ఆసుపత్రిని తప్పకుండా సందర్శించాలిఅని గ్రామ వైద్యుల( ఆర్ ఎం పి) దగ్గరికి వెళ్లి ప్రజల ఇబ్బందులు పడద్దని ప్రభుత్వ దావఖానాలో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని ప్రజలకు తెలియజేశారు. ప్రైవేటు గ్రామ వైద్యుల దగ్గరికి వెళ్లి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలియజేశారు . కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు కూలర్స్ ఫ్రిడ్జ్ ని తనిఖీలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు డాక్టర్ మధు మెడికల్ ఆఫీసర్, డిప్యూటీ ఆఫీస్ సూపర్వైజర్ వీసాల కృష్ణ, ఎస్ యు ఓ లింగ నాయక్, ఎంటిఎస్ కుమరారం అరుణ్ బాబు, ఏఎన్ఎం పద్మ, రమాదేవి, ఆశాలు పాల్గొనడం జరిగింది.

# కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, జూన్ 6(మనం న్యూస్) :** కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి కోరారు. మంగళవారం నేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అజయ్ తండా గ్రామంలో వైద్యాధికారి డాక్టర్ ఆర్. శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బానోత్. పార్వతి శంకర్ తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో మూడు రోజులు పాటు జరగనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో కే జమలారెడ్డి మాట్లాడుతూ కంటి అద్దాలు అవసరమైన ప్రతి ఒక్కరికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ అవసరమైన వారిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు డాక్టర్ నిరోష పాల్వాయి, వైద్య సిబ్బంది సిహెచ్ఓ చావ దుర్గా, ఎంపీహెచ్వోలు చంద్రశేఖర్, వీరన్న, పీఎంఓ శోబన్ బాబు, ఉప సర్పంచ్ తేజావత్ నాగేశ్వరరావు, ఏఎన్ఎం లు కే. నాగమణి, టి.స్వాతి, బి విజయ, ఆశ కార్యకర్తలు, అంగన్వాడి టీచర్ పాల్గొన్నారు.

# చెరువులను పరిశీలించిన ఎస్ఐ రతీష్



**ఆళ్లపల్లి, జూన్ 6 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా నిర్వహించే దశాబ్ది ఉత్సవాల భాగంగా జూన్ 8న చెరువుల పండగ నిర్వహణ కార్యక్రమనికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఎస్ఐ రతీష్ మండల వ్యాప్తంగా 12 గ్రామ పంచాయతీలలోని చెరువులను మంగళ వారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువుల వద్ద ఉన్న పరిస్థితులను క్షుణంగా పరిశీలించి ఉత్సవ నిర్వహణకు హాజరయ్యే జనాభా అంచనా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ వెంకటరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, కానిస్టేబుల్ ఎం. శ్రీనివాస్, కే. ఉపేందర్, వై. శ్రీనివాస్, వి. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫోటోగ్రాఫర్‌గా ధనగం రఘు

**కరకగూడెం జూన్ 6 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో నవభారత్ లో జరుగుతున్న దళితబంధు ద్వారా లబ్ధి పొంది అభివృద్ధి చెందుతున్న భద్రాచలం నియోజకవర్గం దుమ్ముగూడెంమండలం సీతా నగరం గ్రామానికి చెందిన దనగం రఘు ను ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా ఎంపిక చేసారు. పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు, మంగళవారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుల సమక్షంలో ధనగం రఘుని శాలువాతో సత్కరించి అవార్డుని ప్రధానం చేశారు.ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ మాట్లాడుతూసామాజిక వివక్షకు అలచివేతకు గురవుతున్న దళితుల ఉద్ధరణ కోసమే దళితుల్లో ఆర్థిక సాధికారణ స్వాలంబన సాధించేందుకు దళితులు ఆర్థికంగా ఎదగడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టింది అని అన్నారు. ఈ పథకం కింద పది లక్షల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా నేరుగా లబ్ధిదారుల కు అందజేస్తుంది. ఈ దళిత బంధు పథకాన్ని వినియోగించుకుని జిల్లాలోని అభివృద్ధి పథంలో ధనగం రఘు ముందున్నారని అన్నారు. రఘు ఫోటో స్టూడియోను నిర్మించుకొని ఆర్థికంగా ఎదగడమే కాకుండా అతను ఇంకొకరికి జీవనోపాధి కలిగించడం సంతోషకరమైన విషయం అని, ధనగం రఘు ఇంకా ఎన్నో ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆయన అన్నారు. యువత వ్యాపార రంగంలో ముందుండాలని వారికి పెద్దన్న లాగా ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు ఉంటారని ఆయన అన్నారు. ఈ దళిత బందు పథకం ద్వారా దళితుల జీవన స్థాయి పెరుగుతుందని, ఈ ప్రణాళిక కారణంగా రాష్ట్ర నిరుద్యోగ రేటు తగ్గుతుందని వారు తెలిపారు. దళితులు దళిత బంధు పథకం ద్వారా తమ సొంత వ్యాపారాన్ని ప్రారంభించగలుగుతున్నారు, ఇది వారి అభివృద్ధికి దోహదపడుతుంది, అని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం దళితుల సామాజిక మరియు ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి అనేక అదనపు కార్యక్రమాలను చేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ప్రభుత్వ విప్ పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు రేగాకాంతారావు, కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ఇల్లందు శాసనసభ్యులు బానోతు హరిప్రియ జిల్లా ఎస్పీ వినీత్, కార్పొరేషన్ ఈడీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు





# సాగునీటి దినోత్సవానికి సకల ఏర్పాట్లు

## – జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 6 (మనంప్రతినిధి) :** ఊరూరా చెరువుల పండుగ ప్రతి ఊరిలో జరిగే పెద్ద పండుగని అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దోత్సవాలలో భాగంగా ఈనెల 7వ బుధవారం నిర్వహించనున్న సాగునీటి దినోత్సవం, 8వ తేదీన జరగనున్న ఊరూరా చెరువుల పండుగ, 18వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ మంచినీళ్ల పండుగ కార్యక్రమాలు నిర్వహణపై మంగళవారం ఐడిఓసి కార్యాలయం నుండి ఇరిగేషన్, పంచాయతి రాజ్, మత్స్య శాఖ, పశు సంవర్ధక, వైద్య, రెవెన్యూ, మున్సిపల్ కమిషర్లు, మండల ప్రత్యేక అధికారులు, సర్పంచులు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, కార్యదర్శుల తో వీడియో కాన్ఫెరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,బుధవారం నిర్వహించే సాగునీటి దినోత్సవ కార్యక్రమాలు పర్యవేక్షణకు అన్ని నియోజకవర్గాలకు ఇరిగేషన్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు ఆయన తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సాగునీటి దినోత్సవం కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ బైపాస్ రోడ్డులో ఉన్న భువన్ గార్డెన్స్ నందు జరుగుతుందని, దీనికి ఇరిగేషన్ ఈ ఈ అర్జున్ ప్రత్యేక అధికారిగా ఉంటారని చెప్పారు. అలాగే అశ్వారావుపేట నియోజక వర్గానికి సురేష్ కుమార్ ఇరిగేషన్ ఈ ఈ ఉంటారని, కార్యక్రమం అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ దమ్మపేట నందు జరుగుతుందని చెప్పారు. ఇల్లందు నియోజకవర్గానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ డివిజన్ ప్రత్యేక అధికారిగా ఉంటారని కార్యక్రమం ఇల్లందులపాడు చెరువు వద్ద జరుగుతుందని చెప్పారు. అలాగే పినపాక నియోజకవర్గంలో ఎస్ఆర్ఎల్ఐపి పంప్ హౌస్ ఫేస్ వన్, బిజీ కొత్తూరు, అశ్వాపురంలో జరుగుతుందని ఈ కార్యక్రమ పర్యవేక్షణ బాధ్యతలు వెంకటేశ్వర రావు, ఈ ఈ ఇరిగేషన్ చేస్తారని చెప్పారు. భద్రాచలం నియోజకవర్గంలో మార్కెట్ యార్డు చర్ల నందు జరుగుతుందని, ఇరిగేషన్ ఈ ఈ రాం ప్రసాద్ పర్యవేక్షణ చేస్తారని చెప్పారు. సాగునీటి దినోత్సవంలో రైతులు, ప్రజాప్రతినిధులు ఇరిగేషన్, అధికారులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఊరూరా చెరువుల పండుగ కార్యక్రమంలో ప్రతి గ్రామం నుండి ప్రజలు బతుకమ్మలు, బోనాలతో ఊరేగింపుగా చెరువుకట్టకు చేరుకోవాలని ఆయన తెలిపారు. మత్స్య కారులు వలలతో రావాలని చెప్పారు. చెరువుకట్ట వద్ద కట్టమైసమ్మ పూజలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. తదుపరి సభ ఉంటుంది కాబట్టి ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సభలో అతిధులు రాష్ట్ర ఏర్పాటు తదుపరి చెరువుల అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను తెలియ చేస్తారని ఆయన పేర్కొన్నారు. బతుకమ్మ బోనాలను చెరువులో వదిలేందుకు ఏర్పాట్లు చేయాలని చెప్పారు. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు కార్యక్రమం నిర్వహించుటకు షెడ్యూల్ తయారు చేయాలని చెప్పారు. ప్రతి గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి వీఆర్ఏ, ఉపాధి హామీ పథకం సిబ్బంది, విద్యుత్ శాఖ లైన్ మెన్ పర్యవేక్షణ చేయాలని, తదుపరి మండల అధికారి పర్యవేక్షణ చేయాలని చెప్పారు. ఓవరాల్ ఏర్పాట్లు పర్యవేక్షణ ఇరిగేషన్ అధికారులు. ఎర్యవేక్షణ చేయాలని చెప్పారు. జిల్లాలోని 481 గ్రామ పంచాయతీలుండగా 401 పంచాయతిలల్లో చెరువులు న్నాయని, వాటిలో 50 మారుమూల గ్రామాల్లో ఉన్నాయని, అవి కాకుండా 351 గ్రామ పంచాయతీల్లో ఊరూరా చెరువుల పండుగకు ఏర్పాట్లు చేయాలని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇరిగేషన్ ఎస్ ఈలు వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిపిఓ రమాకాంత్, జడ్పీ సీఈఓ విద్యాలత, వైద్యాధికారి శిరీష, అసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు, మున్సిపల్ కమిషర్లు, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపివోలు, సర్పంచులు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఆధ్వర్యంలో యూత్ డిక్లరేషన్ ప్రచారం...

## టీపీసీసీ మెంబర్ సున్నం నాగమణి...

**అన్నపురెడ్డిపల్లి జూన్ 06( మనం న్యూస్):** మండల పరిధిలో తొట్టి పంపు గ్రామపంచాయతీ ఒడ్డుగూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మండల అధ్యక్షుడు వనమా గాంధీ అధ్యక్షతన, టీపీసీసీ మెంబర్, ములకలపల్లి జెడ్పిటిసి సున్నం నాగమణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్ర, యూత్ డిక్లరేషన్, ప్రారంభించిన రాహుల్ గాంధీ సందేశ కరపత్రాల గురించి మంగళవారం వివరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, పోడు భూముల హక్కుపత్రాలు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి 5 లక్షలు, ధరణి పోర్టల్ రద్దు, ఆరోగ్యశ్రీ పథకానికి 5 లక్షలు, రేషన్ షాపులలో 9 రకాల నిత్యావసర సరుకులు, ఇందిరమ్మ రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి ఎకరానికి 15000 రూపాయలు, అన్ని రకాల పట్టులకు గిట్టుబాటు ధరలతో కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ లో మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాలు భర్తీ, నిరుద్యోగులకు నెలకు 4000 రూపాయలు నిరుద్యోగ భృతి, ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ ఈ వర్గాల విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్, 18 సంవత్సరాల పైబడి చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రికల్ స్కూటర్ఇవ్వడం జరుగుతుందని, ఈసారి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేలా కృషి చేయాలని, అక్కడ ఉన్న ఉపాధి హామీ కూలీలకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఇనుపనూరు జమలయ్య,తానం నాగేంద్రబాబు,సున్నం పెద్దిరాజు, ఊకే వసంతరావు, లక్ష్మీ, పోతమ్మ,దేవి,ఉపాది హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పేదలకు ఉపాధి హామీ పథకం కోసం ఉద్యమిద్దాం

## – ప్రజలకు కనీస వసతులు కల్పనకు పోరాడుతుంది కమ్యూనిస్టులే

## – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 6 (మనంప్రతినిధి) :** పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు గ్రామీణ ఉపాధి హామీపథకం తరహాలో పట్టణ ఉపాధి చట్టం చేయాలనీ కేంద్రంపై పోరాడేందుకు సిద్ధంకావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. జూన్ 11న భద్రాది కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాగర్జన బహిరంగ సభ ప్రచారంలో భాగంగా మంగళవారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం, ప్రగతినగర్, బూడిదగడ్డ, ప్యూన్ బస్తి, చిట్టిరామవరం, మెషెన్ కాలనీ, ఎస్పీబి నగర్, పాతకొత్తగూడెం తదితర బస్తీల్లో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, కేంద్ర, రాష్ట్ర పాలకుల ఎన్నికల హామీల అమలు, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ, పోడు సాగుదారులకు పట్టాలు, రాజ్యాంగ, లౌకిక వ్యవస్థల పరిరక్షణ ఎజెండాగా బహిరంగసభ నిర్వహిస్తున్నామని తెలిపారు. బిజెపి పాలనలో ప్రజల్లో అభద్రతాభావం నెలకొందని, ఈ పరిస్థితిలో ప్రజలందరూ ఏకమై దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతిపరులు, అక్రమాలర్కులకు బిజెపి అండగా నిలుస్తోందని, ప్రజలకు చెందాల్సిన సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడమే పనిగా పెట్టుకుందని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీని విస్మరించిందని, కార్మిక చట్టాలను రద్దుచేసి వారి హక్కులను కాలరాస్తున్నారని, పెట్రోల్, డీజిల్, నిత్యావసర ధరలతో ప్రజల నడ్డివిరుస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగుల క్రమబద్దీకరణ, పోడు భూముల సమస్య, సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యను ఏండ్లు గడుస్తున్నా పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఎజెండాగా చేసుకొని జూన్ 11న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో లక్ష మందితో రాష్ట్ర స్థాయి ప్రజాగర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీలు, సంఘాలకతీతంగా ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు తరళిరావాలని పిలుపునిచ్చారు.సమావేశాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు వై శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు, కౌన్సిలర్లు, నాయకులు కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్, మాచర్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, సత్యనారాయణాచారి, మునిగడప వెంకటేశ్వర్లు, మునిగడప పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక రంగం అభివృద్ధితోనే పురోగతి...

## కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్ జూన్ 6 (మనం ప్రతినిధి):** జిల్లాలో వ్యవసాయ రంగం కు ఎదురు లేకుండా ఉన్నప్పటికీ అనుబంధంగా పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందితేనే పురోగతి ఉంటుందని జిల్లా కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు.మంగళవారం ఐ డి ఓ సి లోని కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల లో భాగంగా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ముందుగా సభను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.వ్యవసాయ రంగాన్ని దాటి పారిశ్రామికీకరణ జరిగినప్పుడే పురోగతిలో ఉంటామని అన్నారు.జిల్లాలో 185 క్వారీలు లీజుకు నడుస్తున్నాయని 915 మైక్రో యూనిట్స్ ఉన్నాయని ఒక వెయ్యి యూనిట్స్ ఇతరత్రా నడుస్తున్నాయని కలెక్టర్ తెలిపారు.కష్టపడితేనే ఉన్నతంగా రాణించగలుగుతామని కష్టపడే తత్వాన్ని ఇష్టంతో పెంపొందించుకోవాలన్నారు.జిల్లాలో 305 మందికి దళిత బంధు పథకాన్ని వర్తింపజేశామన్నారు.మరిపెడ మెయిన్ రోడ్ లో నెలకొల్పిన వస్త్ర దుకాణం రాణిస్తున్నదంటే అందుకు కారణం కష్టపడే తత్వం ప్రధానంగా ఉందన్నారు ఎదుగుదల వేగవంతంగా ఉండాలంటే సేవారంగం ముందు నిలబడుతుందని అనంతరం పరిశ్రమ రంగమేనని తెలియజేశారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాగునీటి రంగానికి ప్రాధాన్యత పెరిగిందని తద్వారా పంటల విస్తీర్ణం పెరిగిందని దిగుబడి సాధిస్తున్నారని కొనుగోలు చేసిన పంటను నిలువ చేసుకునే సామర్థ్యాన్ని ఏర్పాటు చేసుకోనవలసిన అవసరం ఉందన్నారు. అందుకు కారణం విద్యుత్ రంగమేనని నాణ్యమైన విద్యుత్తును అందించడమేనని 24 గంటలు నిరంతర సరఫరా కారణమని స్పష్టం చేశారుజిల్లాలో పారిశ్రామిక రంగాన్ని నెలకొల్పుకునేందుకు కావలసిన విద్యుత్తును అందిస్తున్నందున ఔత్సాహకులు పరిశ్రమలను నెలకొల్పుకునేందుకు ముందడుగు వేయాలి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి దూర దృష్టితో 9 వసంతాల పాటు నిరంతరంగా శ్రమిస్తూ బంగారు తెలంగాణ దిశగా అన్ని రంగాలలో అభివృద్ధిని వేగవంతం చేశారని అందులో మొట్టమొదటిది విద్యుత్ రంగం అన్నారు. యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు మాట్లాడుతూ...ఏ రంగంలోనైనా రాణించాలంటే స్కిల్స్ అవసరమని విద్యను అభ్యసించిన వారందరూ పరిశ్రమల కు సంబంధించిన వృత్తులలో నిష్ణాణితులు కావాలని కోరుతూ అందుకు ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఆ దిశగా ముందడుగు వేయాలన్నారు ప్రతి ఒక్కరూ ఉద్యోగాలు చేయాలన్న తలంపు సరికాదని పారిశ్రామికవేత్తలుగా రాణించేందుకు అవకాశాలు కూడా ఉన్నందున దృష్టి పెట్టాలన్నారు.ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు మాట్లాడుతూ... యువత ఏమైపోతుందోనన్న బాధగా ఉందని సరైన గాడిలో పెట్టాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు అధికారులపై ఉందన్నారు సమన్వయ సహకారంతో పరిశ్రమల నెలకొల్పేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత విద్యనభ్యసించిన రాణించ లేక పోతున్నారంటే అందుకు కారణం స్కిల్స్ లేకపోవడమేనన్నారు. విద్యకు తగినట్లుగా సమాజంలో రాణించేందుకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలన్నారు జిల్లాలో టెక్స్టైల్ పార్క్ నిర్మాణం కొరకు 500 ఎకరాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు జిల్లా కేంద్రంలో ఏ పనిలో చూసిన ఇతర రాష్ట్రాల ప్రజలే కనిపిస్తున్నారని స్వరాష్ట్ర ప్రజలు కష్టపడే తత్వాన్ని మర్చిపోయారన్నారు కష్టపడే తత్వం గౌరవాన్ని ఇస్తుందని అది గుర్తు చేసుకోవాలన్నారు జిల్లాలో సమర్థవంతమైన యంత్రాంగం ఉందని తమ వంతు కూడా శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుకు సహకరిస్తామన్నారు. మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ కష్టపడందే ఏదీ మన దరికి రాదని శోధించి సాధించాలన్నారు. తాను నీటిపారుదల శాఖలో ఇంజనీరింగ్ అధికారిగా పనిచేస్తూ తురుత రాజకీయంలోకి అడుగుపెట్టానని కలిసి రాకపోవడంతో పారిశ్రామిక రంగంలోకి అడుగు పెట్టానన్నారు కోటి రూపాయల బ్యాంకు రుణము తో ఒక ఎకరం భూమిలో విత్తన శుద్ధి యూనిట్ని నెలకొల్పడం జరిగిందన్నారు ఆయా రంగాలలో ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీలు రాయితీలు అనేకం పొందానని నేటి యువతకు ఇవన్నీ తెలియవు అన్నారు. ఏ సంస్థ నెలకొల్పిన వినియోగదారులకు సేవలందించినప్పుడే ఎదుగుదలకు మార్గాలు సులభమైతాయన్నారు నిరంతరం రంగాలలో రాణించేందుకు తప్పించాలని అవే ఎదుగుదలకు సోపానాలన్నారు జిల్లాలో గ్రానైట్స్ టెక్స్ టైల్స్ ఫ్యాక్టరీలు నెలకొల్పుకునేందుకు ఔత్సాహికులు ముందుకు రావాలన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అబ్దుల్ కలాం వంటి మహానుభావులు అడుగుజాడల్లో నడవాలని కోరారు యువత ఏ రంగంలోనైనా అడిగిడే ముందు ఇష్టపడి ముందడుగు వేయాలని కష్టపడి ఆలోచన తెలివి పెట్టుబడులుగా పెడితే పురోగతి ఉంటుందన్నారు.అనంతరం పారిశ్రామిక రంగంలో అభివృద్ధి సాధిస్తున్న పలువురు పారిశ్రామికవేత్తలను అతిథులు శాలువాలు కప్పి మెమెంటోలు అందించి ఘనంగా సన్మానించారు.పరిశ్రమల శాఖ సంబంధిత రంగాలతో స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఫరీద్, పరిశ్రమల శాఖ అధికారి సత్యనారాయణ దశాబ్ది ఉత్సవాల నోడల్ అధికారి సూర్యనారాయణ జిల్లా అధికారులు పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ రెజ్లర్లకు న్యాయం చేయాలి



**గార్ల, జూన్ 06(మనం న్యూస్):** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ చేతిలో లైంగిక వేధింపులకు గురైన మహిళ రెజ్లర్లకు న్యాయం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ పై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిపిఎం మండల కమిటీ అధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతగా ఉండాల్సిన ఎంపి క్రీడలలో దేశం తరపున ఆడుతున్న రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడటం సిగ్గు మాలిన చర్య అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై హింస, దాడులు, లైంగిక వేధింపులు మరింత ఎక్కువ అయ్యాయని ఆవేదన వెలిబుచ్చారు. మహిళ రక్షణ చట్టాలను పటిష్ఠంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైయ్యాయని విమర్శించారు. మహిళ రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుని కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హితవు పలికారు. వేధింపులకు గురై న్యాయం కోసం అందోళన చేస్తున్న మహిళ రెజ్లర్లకు దేశం మొత్తం అండగా నిలవాలని కోరారు. ఈ రాస్తారోకో లో నాయకులు అంబటి వీరస్వామి, బి.అప్పిరెడ్డి, మౌలాన మేస్త్రి, రేఖం శ్రీనివాస్, జడ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సిబ్బంది నరేష్, రాజు, కోటయ్య, బిక్షం, అంజయ్య ,శ్యామ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మనం మహబూబాబాద్

## అక్రమాలకు అడ్డుకట్ట జిల్లా టాస్క్ ఫోర్స్

### ఎస్పీ శరత్ చంద్ర పవార్




**మహబూబాబాద్, జూన్ 06(మనం ప్రతినిధి):** జిల్లాలో అక్రమాలకు అడ్డుకట్టగా టాస్క్ ఫోర్స్ నిలిచిందని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అన్నారు. మంగళవారంనాడు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతనంగా నిర్మించిన టాస్క్ ఫోర్స్ ఆఫీస్ ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంబించారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డీ.సి.అర్.బి ఇన్స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్,సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్,ఎస్.బి ఇన్స్పెక్టర్ ఫనిధర్ ,అర్.ఐ నరసయ్య,లాల్ బాబు, టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ రమేష్ బాబు, సంతోష్,టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## సురక్ష భీమా యోజన రూ.2 లక్షల నగదు చెక్కు అందజేత



**పెద్దగూడూరు, జూన్ 6(మనం న్యూస్) :** యూనియన్ బ్యాంక్ సురక్ష భీమా యోజన కింద మంజూరైన 2 లక్షల నగదు చెక్కును బ్యాంక్ మేనేజర్ అందచేశారు. గూడూరు మండలం చిన్న ఏల్లాపురం గ్రామ శివారు హంతండాలో ప్రమాదవ శాత్తు మార్చి నెలలో పిడుగు పడి చెట్టు కూలి ధరంసోత్ శంకర్ చనిపోయాడు. అతను యూనియన్ బ్యాంకు లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం 20 రూపాయల ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాన్ని ప్రతి సంవత్సరం పునరుద్ధరణ చేసుకుంటున్నాడు. దీంతో మృతుడి కుటుంబానికి రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా నగదు చెక్కును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గూడూరు బ్రాంచ్ మేనేజర్ బన్సీలాల్ నామిని అయినటువంటి దరంసోత్ జ్యోతి కి అందజేశారు. ప్రజలందరూ ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టిఎస్‌పిఎస్‌సి కమిటీని రద్దు చేయాలి

### బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్



**మహబూబాబాద్, జూన్ 06(మనం ప్రతినిధి):** అవినీతి అక్రమాలకు పాల్పడిన టిఎస్‌పిఎస్‌సి కమిటీ ని రద్దు చేయాలనీ బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ డిమాండ్ చేసారు. మంగళవారం నాడు మహబూబాబాద్ బిఎస్పి అసెంబ్లీ యూనిట్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి.ఎస్.పి.ఎస్.సి పేపర్ లీకేజ్ కి భాద్యులైన కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులను తొలగించకుండా వారిని శిక్షించకుండా కేవలం కంటి తుడుపు చర్యగా ప్రభుత్వం పరీక్షను మాత్రమే రద్దు చేసిందని ఆయన ఆరోపించారు. ఈ విషయం పై బిఎస్పి నాయకులు టి.ఎస్.పి.ఎస్.సి కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే పోలీస్ లు కఠినంగా వ్యవహరించి మహిళా నాయకురాళ్లతో దురుసుగా వ్యవహరించడం సిగ్గు చేటు అని ఆయన అన్నారు. ప్రభుత్వంలో వున్న పెద్దల హస్తంతోనే ఈ పేపర్ లీకేజ్ జరిగింది అని ఆయన అన్నారు. కమిటీ చైర్మన్ సభ్యులను తొలగించి తక్షణమే మరలా పరీక్ష ను వాయిదా వేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ సమావేశం లో జిల్లా ఇంచార్జ్ ఎల్. విజయ్ కాంత్, జిల్లా కోశాధికారి జింక లక్ష్మణ్, అసెంబ్లీ అధ్యక్షులు తోకల నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఉబ్బపెల్లి శ్రావణ్, కార్యదర్శి సీత సాయి కిరణ్, గుగులోత్ నరేష్ నాయక్,ఏ లక్ పతి తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల విధులను కేటాయించాలి : కలెక్టర్

**మహబూబాబాద్, జూన్ 6(మనం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల విధులను అధికారులకు కేటాయించి నివేదిక పంపాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశం మందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవ కార్యక్రమాల లో భాగంగా జూన్ 9 తెలంగాణ సంక్షేమ సంబరాలు అదేవిధంగా జూన్ 14 తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాలు ఏర్పాట్లను అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ముందుగా జూన్ 9 తెలంగాణ సంక్షేమ సంబరాల ఏర్పాట్ల పై కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నాటి పరిస్థితులను తెలియజేయాలని అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి తొమ్మిది సంవత్సరాల కాలంగా చేపట్టిన అభివృద్ధిని పథకాల వారీగా తెలియజేయాల్సి ఉంటుందన్నారు.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆసరా పింఛన్లు రెండు పడక గదుల ఇండ్లు దళిత బంధు గొర్రెల పంపిణీ వంటి బహుళ ప్రయోజనాలను అందించే పథకాలపై సమగ్ర సమాచారం రూపొందించా లని అన్నారు మహిళా సదస్సు నిర్వహించాలని మహిళలకు 33 శాతం రిజర్వేషన్ వినియోగం గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు రిజర్వేషన్ల వలన లబ్ధి పొందిన వాళ్ళ వివరాలను కూడా తెలియ చెప్పాలన్నారు సంక్షేమ దినోత్సవం నియోజకవర్గం వారీగా సంబంధిత శాసనసభ్యుల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని అధికారులు



సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.అదేవిధంగా జూన్ 14వ తేదీ వైద్య ఆరోగ్య దినోత్సవంలో భాగంగా కెసిఆర్ కిట్ ఆరోగ్యలక్ష్మి ప్రభుత్వ ఆసుపత్రులలో విజయవంతంగా కొనసాగుతున్న సాధారణ ప్రసవాలు కంటి వెలుగు కార్యక్రమం ఆరోగ్యం మహిళ కార్యక్రమాలే కాక ప్రభుత్వ ఆసుపత్రిలో అందించే వైద్య సేవలైన తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ క్రింద చేపడుతున్న ఉచిత రక్త పరీక్షలు సిటీ స్కాన్ ఎక్స్రే వంటి ఆధునిక సౌకర్యాలు మెరుగుపరిచిన దృశ్య ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు భారీ ఎత్తున ర్యాలీ ఏర్పాట్లు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జడ్పిసిఓ రమాదేవి దశాబ్ది ఉత్సవాల నోడల్ అధికారులు సూర్యనారాయణ సుధాకర్ జిల్లా వైద్య శాఖ అధికారి హరీష్ రాజు జిల్లా పంచాయతీ అధికారి నర్మద ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ –1 పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు : కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్, జూన్ 6 (మనం ప్రతినిధి):** గ్రూప్ వన్ పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి లోని కలెక్టర్ సమావేశ మందిరంలో గ్రూప్ వన్ పరీక్షలు నిర్వహణ పటిష్టమైన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి అధికారులతో ముందస్తు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈనెల 11వ తేదీ గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణకు 4046 మంది పరీక్షలు రాస్తున్నారని అందుకుగాను జిల్లాలో 13 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అందుకుగాను నాలుగు రూట్లు విభజించడం జరిగిందన్నారు. మహబూబాబాద్ మరిపెడ తొర్రూరు లలో పరీక్షా కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు.పరీక్ష కేంద్రాల నిర్వహణ పూర్తి బాధ్యత చీఫ్ సూపర్డెంట్లదేనని తెలియజేశారు. పరీక్షా కేంద్రానికి ముందు చీఫ్ సూపర్డెంట్ రూములో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించే గ్రూప్ 1 పరీక్ష కేంద్రాలకు 15 నిమిషాల ముందుగానే అనగా 10.15 కు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్టీసీ అధికారులు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలన్నారుపరీక్ష నిర్వహణ సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలని పరీక్ష కేంద్రాల వద్ద 144 శిక్షణ అమల్లో ఉంటుందన్నారు పరీక్ష కేంద్రాలలోనికి ఇతరులకు ప్రవేశం లేదన్నారు.పరీక్షలు వ్రాసేవారు బూట్లు వేసుకొని రాకూడదని సెల్ ఫోన్లు అనుమతి లేదని తెలియజేశారు.అధికారులు పరీక్షలు రాసే విద్యార్థులకు త్రాగునీరు నిరంతర విద్యుత్ సరఫరా వైద్య శిబిరాల ఏర్పాటు మరుగుదొడ్ల సౌకర్యం వంటివి కల్పించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ ఏఎస్పీ చెన్నయ్య జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి

## సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

**మరిపెడ, జూన్ 06(మనం న్యూస్):** 58 జిఓ కింద పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న భూ పోరాటం పై ప్రభుత్వ నిర్బంధం వీడాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక భార్గవ్ ఫంక్షన్ హాల్ సిపిఎం మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశం నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్రంలో 70 ఎకరాలలో లక్షల మంది పేదలు గుడిసెలు వేసుకున్నారని ఈ క్రమంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మూడు వేల మంది పేదలు కలెక్టర్ కార్యాలయం వెనకాల మూడు దఫాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారన్నారు. వారందరికీ ప్రభుత్వం58 జీవో కింద పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో మరిపెడ పట్టణ కేంద్రంలో 465 సర్వే నెంబర్లు లో వందల ఎకరాల ప్రభుత్వం మిగులు భూమి ఉందని సిపిఎం ఆధ్వర్యంలో భూ పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. అకాల వర్షానికి పంట నష్టపోయి



ఆర్థిక ఇబ్బందులకు గురైన రైతులకు ఎకరానికి 10వేల రూపాయలు నష్టపరిహారాన్ని వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీస్తుందని పేర్కొన్నారు. రానున్న కాలంలో బిజెపి ప్రభుత్వాన్ని గాద్దే దించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుండి వీరన్న, పార్టీ మండల ఆర్గనైజర్ బాణాల రాజయ్య, నాయకులు కందల రమేష్, అల్లి శ్రీనివాస్ రెడ్డి, తుము మల్లయ్య, నందిపాటి వెంకన్న, పుల్లూరు దేవయ్య, తాటికొండ అనంత చారి, కొండా ఉప్పలయ్య, రాజశేఖర్, షరీఫ్, తదితరులు ఉన్నారు.

# సిపిఎం నాయకులకు పార్టీ సాహిత్యం పుస్తకాలు అందజేత



**గార్ల జూన్ 06(మనం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన ప్రముఖులు, బి ఎస్ ఎన్ ఎల్ విశ్రాంత ఉద్యోగి గోదా నరేందర్ జైన్ కమ్యూనిస్టు పార్టీ సాహిత్య పుస్తకాలను సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ కు మంగళవారం అందించారు.కారల్ మారక్స్ జీవిత చరిత్ర,మంచి కమ్యూనిస్టుగా ఎలా ఉండాలి,కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం తదితర పుస్తకాలను యూటిఎఫ్ మాజీ నాయకులు గట్టు అనంత రాములు, పెద్దలు మోడెం కొమురయ్య తో తో కలిసి అందజేశారు. నిరంతరం అధ్యయనం చేస్తూ పోరాటాలు చేయడమే కమ్యూనిస్టు ల కర్తవ్యం అని ఈ సందర్భంగా అన్నారు.

# సాగునీటి దినోత్సవాన్ని విజయవంతం చేయాలి...

## నీటిపారుదల శాఖ ఏఈపి. సుదర్శన్ రావు



**మరిపెడ, జూన్ 06(మనం న్యూస్):** సాగునీటి దినోత్సవ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని నీటిపారుదల శాఖ డోర్నకల్ నియోజకవర్గ స్థాయి అధికారి ఏ ఈ, పి సుదర్శన్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నేడు 7వ. తేదీన నరసింహుల పేట మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్లో ఉదయం 10 గంటలకు సాగునీటి దినోత్సవ ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నా మన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరములు పూర్తి చేసుకొని పదవ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా నిర్వహించే దశాబ్ది ఉత్సవంలో భాగంగా సాగునీటి ఉత్సవంలో సకాలంలోరైతులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న నీటి వనరులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత సాగునీటి రంగంలో సాధించిన విజయాలను ప్రజలకు ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ సవివరంగా వివరిస్తార న్నారు

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మరిపెడ, జూన్ 06(మనం న్యూస్):** భవన నిర్మాణం రంగంలో పనిచేస్తు లేబర్ కార్డు కలిగి ఉన్న ప్రతి కార్మికుడికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సిఎస్ హెల్త్ కేర్ జిల్లా ఇన్చార్జి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం



మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక సీతారాంపురం హైస్కూల్ ఆవరణంలో హెల్త్ క్యాంప్ ను సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న అధ్యక్ష తన నిర్వహించరు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్ కార్డు తీసుకోవాలని తీసుకున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆరోగ్య పరీక్షలు ఉపయోగపడతాయన్నారు. ప్రస్తుతం కార్డు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించబడును అన్నారు. వచ్చే సంవత్సరం కార్డులో ఉన్న కుటుంబ సభ్యులందరికీ ఆరోగ్యపరీక్ష ఉచిత సేవలు పొందవచ్చు నన్నారు. కార్మిక హెల్ప్ బోర్డు నిధుల నుండి 50 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష నిర్వహించిన అనంతరం ఆరోగ్య బాగోలేకపోతే ఇతర ఆస్పటల్ కు రిఫర్ చేస్తావని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, కోఆర్డినేటర్ ప్రేమ్ కుమార్, క్యాంపు కోఆర్డినేటర్ ఉపేందర్, భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు.

# బొల్లిన విష్ణుకు కలెక్టర్ అభినందనలు

**ఖమ్మం, జూన్ 6(మనం న్యూస్):** ఖమ్మం కు చెందిన బొల్లిన రామకృష్ణ, ప్రత్తిగడప అనురాధ ల కుమారుడు సర్వజ్ఞ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బొల్లిన జిష్ణు కళ్ళకు గంతలు కట్టుకొని, కీ బోర్డుపై ఏకధాటిగా 20 పాటలు వాయించినందుకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు గుర్తించి ప్రశంసాపత్రం అందజేశారు. అట్టి ప్రశంసాపత్రాన్ని



మంగళవారం ఐడిఓసి లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ చేతుల మీదుగా జిష్ణు అందుకున్నారు. ఈ సందర్భంగా జిష్ణు సంగీత గురువు, ప్రశాంతి సంగీతాలయానికి చెందిన జి. అశోక్, జిష్ణు తాతయ్య నరసింహ రాజు, అమ్మమ్మ లక్ష్మి, తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

# అవకాశాలను అందిపుచ్చుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

- రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- అవకాశాలకు స్వర్గధామం భద్రాద్రి జిల్లా
- టిఎస్ ఐపాస్ ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 22,956 కోట్లుతో 429 యూనిట్లకు అనుమతులు
- 274 యూనిట్లుకు 26.29 కోట్లు రాయితీలు మంజూరు






**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 6 (మనంప్రతినిధి) :** అవకాశాలను అందిపుచ్చుకుని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తెలిపారు . మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్బి ఉత్సవాల్లో భాగంగా జిల్లా పరిశ్రమల కేంద్రం ఆద్వర్యంలో నవభారత్లో నిర్వహించిన 'తెలంగాణ పారిశ్రామిక ప్రగతి' కార్యక్రమంలో విప్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఏర్పాటుకు ముందు పరిశ్రమలు స్థాపించాలంటే ఒక్కో కార్యాలయం చుట్టూ , అలాగే బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగిన పరిస్థితి నుండి నేడు 15 రోజుల్లో సులభంగా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నామని చెప్పారు . టిఎస్ ఐపాస్ ద్వారా పరిశ్రమలు ఏర్పాటు ప్రక్రియ సులభతరంగా చేయడంతో పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని చెప్పారు .పరిశ్రమలు ఏర్పాటుకు శాంతిభద్రతలు , సౌకర్యాలు , రాయితీలతో పాటు నీరు , బొగ్గు , విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు నేడు రాష్ట్రంలో కల్పిస్తున్నామని చెప్పారు . అవకాశాలకు స్వర్గధామం మన జిల్లా అని పేర్కొన్నారు . భద్రాద్రి జిల్లాలో పరిశ్రమలు స్థాపనకు కావాల్సిన అన్ని వనరులున్నాయని , ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసిందే తడవుగా అన్ని అనుమతులు మంజూరు చేస్తున్నామని పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటుకు ఔత్సాహికులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు . టిఎస్ ఐపాస్ ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 22,956 కోట్లుతో 429 యూనిట్లు ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేశామని , తద్వారా 11,099 మందికి ఉపాధికల్పించినట్లు చెప్పారు . ఐడియా పథకం క్రింద రాష్ట్ర ఏర్పాటు నుండి మార్చి మాసాంతం వరకు 274 యూనిట్లుకు 26.29 కోట్లు రాయితీలు మంజూరు చేశామని చెప్పారు . జిల్లాలో ఇప్పటి వరకు ఎస్సీలు ఏర్పాటు చేసిన 368 యూనిట్లుకు 24.06 కోట్లు , ఎస్టీలు ఏర్పాటు చేసిన 1010 యూనిట్లుకు 47.37 కోట్లు , విభిన్న ప్రతిభావంతులు ఏర్పాటు చేసిన ఒక యూనిట్కు 4 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరావు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తదుపరి విద్యా , ఉద్యోగ అవకాశాలు కల్పనకు కృషి చేస్తున్నట్లు చెప్పారు . రాష్ట్ర ఏర్పాటు తదుపరి నేడు పల్లెలు , పట్టణాలు అద్బు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు . సాధించిన ప్రగతిని తెలియచేసేందుకు త్వం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఈ నెల 2 వ తేదీ నుండి 22 వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు . జిల్లాలో పరిశ్రమలు స్థాపన వల్ల వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించామని చెప్పారు . నేడు అన్ని రంగాలకు నిరంతరాయంగా 24 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్ల పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు . సులభతర అనుమతి విధానం , పరిశ్రమలకు రాయితీలు కల్పించడంతో పరిశ్రమలు ఏర్పాటు ప్రక్రియ సులభతరమైందని చెప్పారు . ఎస్సీ , ఎస్టీలు , మరియు దివ్యాంగులకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమేనని స్పష్టం చేశారు. ఇల్లందు శాసనసభ్యులు హరిప్రియ మాట్లాడుతూ, అభివృద్ధి జరగాలంటే పారిశ్రామిక రంగం చాలా ముఖ్యమని చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి ఎన్నో పారిశ్రామిక రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని చెప్పారు . గతంలో పవరాలి డే వల్ల పరిశ్రమలు మూతపడ్డాయని నేడు నిరంతరాయంగా అన్ని రంగాలకు నాణ్యమైన విద్యుత్తును ఇస్తున్న రాష్ట్రం మన రాష్ట్రమేనని ఆమె స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈ ద్వారా గ్రామాలు , మండలాల్లో పారిశ్రామిక విప్లవం రావాలని చెప్పారు . ఏజన్సీ ప్రాంతమైన మన జిల్లాలో పరిశ్రముల ఏర్పాటు ఆవశ్యకత ఎంతో ఉందని , పరిశ్రమల పార్కులు ఏర్పాటు చేయాలని చెప్పారు . పరిశ్రమలు ఏర్పాటులో నేడు తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలుస్తున్నదని చెప్పారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ, మన జిల్లా పరిశ్రమలకు పెట్టింది పేరని చెప్పారు. ప్రగతిలో దిక్సూచిగా , ఆదర్శంగా ప్రతి రంగంలో ఆదర్శంగా నిలుస్తున్నామని చెప్పారు . నేడు ఆ పరిశ్రమలు సాధించిన ప్రగతిని ఘనంగా నిర్వహించుకుంటున్నామని చెప్పారు . పరిశ్రమలు ఏర్పాటు ద్వారా చాలా మందికి ఉపాధి కల్పించామని చెప్పారు . సింగరేణి , బిటిపిఎస్ , నవభారత్ , కేటిపిఎస్ , బిపిఎల్ ద్వారా పెట్టుబడులు ద్వారా ఉపాధి లభించినట్లు చెప్పారు . నాణ్యమైన విద్యుత్ , మంచినీరు వంటి సౌకర్యాలుంటేనే పరిశ్రమలు వస్తాయని చెప్పారు . పెద్ద పెద్ద పరిశ్రమలు ఏర్పాటుతో ప్రజలకు సేవలు అందిస్తున్నారని చెప్పారు . ఇవే కాకుండా సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు . కోవిడ్ వంటి విషమ పరిస్థితుల్లో మన రాష్ట్రానికి ఆక్సిజన్ సరఫరా చేశారని పరిశ్రమల సేవలను అభినందించారు . ఎన్నో విపత్కర పరిస్థితుల్లో ఇక్కడున్న పరిశ్రమలు ప్రభుత్వానికి సహాయ సహాకారాలు అందించారని చెప్పారు . మన జిల్లాలో ఈ 9 సంవత్సరాల్లో 22 వేల కోట్ల పెట్టుబడితో పరిశ్రమలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు . అనంతరం సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలలకు డ్యుయల్ డెస్క్ , బెంచీలు అందచేశారు . అనంతరం జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడిన సంస్థల అధికారులను శాలువాలు , మెమెంటోలతో ఘనంగా సత్కరించారు . దళితబంధు పథకం ద్వారా యూనిట్లు ఏర్పాటు చేసిన దళితపారిశ్రామిక వేత్తలను , పరిశ్రమలు ఏర్పాటు చేసి 10 మందికి ఉపాధి కల్పించిన యజమానులను ఉ ఘనంగా సత్కరించారు . అంతకు మందు తెలంగాణ పారిశ్రామిక ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో పరిశ్రమల యొక్క ప్రగతిని జియం చదివి వినిపించారు . ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ సీతారాం , ఎస్సీ కార్పోరేషన్ ఈడి సంజీవరావు , కెటిపిఎస్ 5 , 6 దశల సిఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షలకు ఏర్పాట్లు

**50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు**

**ఖమ్మం, జూన్ 6(మనం బ్యూరో):** ఈ నెల 11న నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షలపై అధికారులు వారి వారి విధుల నిర్వహణపై పూర్తి అవగాహన కల్గి, ఎక్కడా ఏ చిన్న పొరపాటు లేకుండా సజావుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్ లు, లైజన్, అసిస్టెంట్ లైజన్ అధికారులకు కలెక్టర్ పరీక్షల నిర్వహణపై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ ఎప్పటికప్పుడు నియమ నిబంధనలు, మార్గదర్శ కాలను అవగతం చేసుకొని సజావుగా జరిగేలా చూడాలన్నారు. గోడ గడియారాలకు అనుమతి లేదని, ప్రతి అర గంటకు ఒక బెల్లు చొప్పున కొట్టాలన్నారు. ఇన్విజిలేటర్లు, ఫ్రెస్కింగ్ బాధ్యులు, టాయిలెట్/త్రాగునీటి బాధ్యుల జాబితా సమర్పించా లన్నారు. మెటల్ డిటెక్టర్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. పరీక్షా గదులు, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. టాయిలెట్ సైన్ బోర్డులు, పరీక్షా కేంద్రం లే అవుట్ మ్యాపులు ప్రదర్శించా లన్నారు. ఉదయం 9.30 గంటల కల్లా అభ్యర్థులు పరీక్షా కేంద్రం చేరుకోవాలని, పరీక్షా సమయం పూర్తి మ. 1.00 వరకు అభ్యర్థులు ఎవ్వరినీ బయటకు వెళ్లుటకు అనుమతించరని ఆయన అన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్టులను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రానికి బూట్లు వేసుకొని రావద్దని, చెప్పులు వేసుకొని రావాలని ఆయన తెలిపారు. జిల్లాలో 17,366 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాయనున్నట్లు, 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. 11 రూట్లు ఏర్పాటు చేసి పరీక్షల నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. అభ్యర్థుల సౌకర్యం కొరకు ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో డెస్క్, బెంచీలు, త్రాగునీరు తదితర మౌళిక సదుపాయాల కల్పన చూడాలన్నారు. ఆటంకం లేని విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. ఎండాకాలం దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులతో ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువుల అనుమతి లేదన్నారు. ఏ దశలో తప్పిదాలకు తావులేకుండా విజయవంతంగా పరీక్ష చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్వో శిరీష, జిల్లా అధికారులు, లైజన్, అసిస్టెంట్ లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

**మొక్కజొన్న సేకరణలో వేగం పెంచాలి : కలెక్టర్**

మొక్కజొన్న సేకరణలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం ఐడిఓసి లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్పోర్టర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రతిపాదించిన 44 మొక్కజొన్న కేంద్రాలకు గాను, 37 కేంద్రాలు ఇప్పటికి ప్రారంభించినట్లు తెలిపారు. 34 కేంద్రాలలో కొనుగోళ్లు జరిగినట్లు ఆయన అన్నారు. ఇప్పటి వరకు 9167 మంది రైతుల నుండి రూ. 107 కోట్ల 65 లక్షల విలువ గల 54868.753 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు ఆయన అన్నారు. కేంద్రాల్లో సేకరించిన మొక్కజొన్న వెంటనే నిల్వ గిడ్డంగులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. లారీల సంఖ్య, హమాలీల సంఖ్య పెంచాలన్నారు. మొక్కజొన్నల దిగుబడిని బట్టి కేంద్రాల వద్ద గన్నీ బ్యాగులు ముందస్తుగా ఇండెంట్ చేసుకోవాలని, రైతులకు ఏ దశలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, డిసిఓ విజయ కుమారి, డిఎం మార్క్ ఫెడ్ సునీత, అధికారులు, ట్రాన్స్పోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ విజన్ తో అన్ని రంగాలలో అద్భుత ప్రగతి

## ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

### పారిశ్రామిక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం




**ఇల్లందు, జూన్ 06 (మనం న్యూస్):** ఇల్లందు నియోజకవర్గ ఇల్లందు పట్టణ 20 వార్డ్ నందు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం కార్యక్రమానికి ఇ ల్ల ం ద ు శాసనసభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశ్రామిక రంగంలో రాష్ట్రం ఎంతో శరవేగంగా దూసుకుపోతున్నదని అన్నారు, విదేశీ సంస్థలను ఆకర్షించడంతోపాటు కొత్త పరిశ్రమలు ఏర్పాటు సరళీకృతం చేస్తూ టీఎస్... ఐ పాస్ లాంటి విప్లమాత్మక సంస్కరణలు ఎన్నో చేపడుతున్నామన్నారు. ఈ విధానంలో కేవలం 15 రోజులలోనే పరిశ్రమలకు కావలసిన అన్ని రకాల అనుమతులు ఇస్తున్నారని అన్నారు. ఎరిశ్రమలకు అనుమతులు ఇవ్వడమే కాకుండా వాటికి నిరంతరయంగా నాణ్యమైన కరెంటు నీళ్లు కూడా అందిస్తున్నామని అన్నారు. ఇల్లందు రెవిన్యూ , మున్సిపల్ అధికారులు ఎం ఎస్ ఎం ఈ కేటాయించిన 5ఎకరాల్లో కార్యక్రమం అనంతరం ఎం ఎస్ ఎం ఈ శిక్షణ పొందిన ( 57) మంది మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ అసిస్టెంట్ డైరెక్టర్ శివరాం ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరి హరి సింగ్ నాయక్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ అంకుశవాలి జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవరావు, స్థానిక 20 వార్డు కౌన్సిలర్ మొగిలి లక్ష్మి, 3వార్డ్ కోక్కు నాగేశ్వరావు,11 వార్డ్ కౌన్సిలర్ జే కే శీను, పట్టణ నాయకులు పాల్గొన్నారు..